క్లుప్తంగా

అపరకర్మశాలలో పనులకు శంకుస్థాపన



తెనాలి: పట్టణ అయితానగర్ లోని అపర కర్మ శాలలో దాతల సహకారంతో పైఅంతస్తు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జెట్టి చిన్న అంకినీడు, ఈదర నాగేశ్వరరావు, దాతలు నన్నపనేని సతీష్ కుమార్, సోమవరపు నిరంజన్, మన్నె హరీష్, నన్నపనేని ఆంజనేయులు, దేవయజనం మురళీకృష్ణ, కన్నెగంటి పెద్ద వీరయ్య, ఈదర పూర్ణచంద్, రోటరీ క్లబ్ అధ్యక్షుడుఈదర శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, ఈదర వెంకట పూర్ణచంద్, ఈదర బాబు, ఈదర రాజమల్లు, కాకుమాను వెంకటేశ్వరరావు, ఈదర పిచ్చియ్య చౌదరి, అన్నా బత్తుని శ్రీధర్, అన్నాబత్తుని శ్రీనివాసరావు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

ఆశ్రమ వృద్ధులకు నిత్యావసరాల పంపిణీ

తెనాలి: విద్యార్థులకు చదువుతోపాటు సమాజంపై బాధ్యతను తెలియజేయటం మంచి విషయమని నారాయణ స్కూల్ తెనాలి ఒకటో బ్రాంచి నిర్వాహకులను శ్రీమహాత్మా సేవా శాంతి ఆశ్రమ వ్యవస్థాపకుడు వజ్రాల రామలింగాచారి అభినందించారు. థాంక్స్ గివెన్ డేని రోజైన బుధవారం నారాయణ స్కూల్ విద్యార్థులు బుర్రిపాలెంలోని శ్రీమహాత్మా సేవాశాంతి ఆశ్రమంలోని వృద్ధులను కలిసి వారితో మాట్లాడారు. పండ్లు, కూరగాయలు, బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అక్కడ వసతి పొందుతున్న వద్దుల్ని కలసి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా బియ్యం, కూరగాయలు, నిత్యవసర సరుకులు అందజేశారు. నారాయణ స్కూల్ ఏజీఎం నాగరాజు, ప్రిన్సిపల్ నన్నపనేని నాగలక్ష్మి, ఏఓ రఘునాథ్, వైస్ ప్రిన్సిపల్ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

హిందువులపై దాడులు నిరోధించాలి



తెనాలి: బంగ్లాదేశ్‌లో గడచిన నాలుగు నెలలుగా మైనారిటీ హిందువులపై జరుగుతున్న అకృత్యాలు ఎంతో దారుణమని, వెంటనే కేంద్రప్రభుత్వం అక్కడి మైనారిటీ హిందువులకు రక్షణ కల్పించాలని బీజేపీ, హిందూ రక్షణ సంఘాల నాయకులు విజ్ఞప్తిచేశారు. ఆ ప్రకారం బుధవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ వి.సంజనా సింహాకు వినతిపత్రం సమర్పించారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న అకృత్యాలు, ఆ దేశ అంతర్గత రాజకీయ పరిణామాలు, అక్కడి ప్రభుత్వానికి, ప్రజలకు సంబంధించిన అంశం అయినప్పటికీ, ప్రత్యక్షంగా పరోక్షంగా భారతదేశంపైన, దేశప్రజల మనోభావాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వారు ఆందోళన వ్యక్తంచేశారు. మైనారిటీ హిందువుల గృహాలను కూల్చివేయడం, మహిళలపై అత్యాచారాలకు పాల్పడటం, పిల్లల్ని అనాధలను చేయటం, ఇంట్లోకి చొరబడి ఆస్తులు దోచుకోవటం, దేవాలయాలను ధ్వంసం చేయటం వంటివి హిందూ భావజాలానికి గాయం చేసినట్టుగా వారు పేర్కొన్నారు దీనిపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని మైనారిటీ హిందువులకి రక్షణ కల్పించే విధంగా చొరవ చూపాలని వారు కోరారు. బీజేపీ, వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్, హెచ్‌సీవీ, ఎస్ఎస్ఎఫ్, కాపునాడు, బజరంగ్‌దళ్, న్యాయవాద పరిషత్, శివశక్తి, మహిళామోర్చాకు చెందిన వెంకయ్య నాయుడు, నందకిషోర్, హరి, ప్రశాంతి జయరామిరెడ్డి, రఘు, శ్రీనివాసరావు, తమిరిశ అనంతాచార్యులు,విజయ భాస్కర రెడ్డి, కనకదుర్గ, అన్నవరపు వేణు, వి.శ్రీను, మూర్తి, మారుతి, బాలాజీ, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, మల్లికార్జున, రమాదేవి, ఎ. శ్రీనివాసరావు, మైలా హరి, సునీల్‌కుమార్, నరేంద్ర పాల్గొన్నారు.

పదో తరగతి బాలిక అదృశ్యం

తెనాలిరూరల్: పదో తరగతి బాలిక అదృశ్యమవడంపై కేసు నమోదైంది. మండలంలోని అంగలకుదురుకు చెందిన బాలిక మంగళవారం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులను బుధవారం ఆశ్రయించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆభరణం చోరీపై కేసు

తెనాలిరూరల్: బంగారు ఆభరణం చోరీ అవడంపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణ గంగానమ్మపేటకు చెందిన జొన్నకూటి మాధవి తన బంగారపు కడియం, ఇతర ఆభరణాలు ఇంట్లో పెట్టింది. కొన్ని రోజుల అనంతరం బంగారపు కడియం మాత్రమే కనబడకుండా పోయింది. దీంతో ఇంట్లో పనిచేసే వాళ్ల లేదా బయటి వారు తీసి ఉంటారని అనుమానిస్తూ పోలీసులను ఆశ్రయించింది. టూ టౌన్ పోలీసులు బధవారం కేసు నమోదు చేశారు.

విస్తరణ అంటే ఇదా?

- ఇంకెందుకు రహదారులు విస్తరించడం.?
- విద్యుత్, ఇంటర్నెట్ స్తంభాలు తొలగించకుండానే విస్తరణ
- మరమ్మతులు చేసిన చోట తొలగించని రాళ్లు



స్తంభాలు తొలగించకుండానే బోస్‌రోడ్డులో విస్తరణ పనులు

తెనాలిరూరల్: 'తెనాలిలో ప్రధానమైనది ట్రాఫిక్ సమస్య.. దీనిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం..' అంటూ పట్టణానికి కొత్తగా వచ్చి పోలీసు అధికారులు, లేదా మున్సిపల్ కమిషనర్లు చెబుతుంటారు. అయినా ఈ దిశగా పూర్తిస్థాయి చర్యలు తీసుకున్న దాఖలాలు కనబడవు. సెలక్షన్ గ్రేడ్ హోదా కలిగిన తెనాలి పురపాలక సంఘానికి నిధుల కొరత లేదు. ఏడాదికి రూ. 10 కోట్లకుపైగా ఇంటి పన్నుల రూపంలో, సుమారు మరో రూ. 1.50 కోట్లు ఖాళీ స్థలాల పన్నుగా, స్టాంపు డ్యూటీ కింద రూ. మూడు కోట్లకు పైగానే ఆదాయం వస్తుంది. జిల్లాలో గుంటూరు నగరపాలక సంస్థ అనంతరం ఎక్కువ ఆదాయం ఉన్న పట్టణం తెనాలి. ఇక్కడ నిధులు పేరుకుపోతుండడంతో అధికారులు, పాలకులు అవసరం ఉన్నా లేకపోయినా 'అభివృద్ధి' పేరిట పనులు చేపడుతుంటారన్న రివాజు ఉంది. ఇందుకు పట్టణంలో చేపట్టిన, ప్రస్తుతం కొనసాగుతున్న రోడ్ల విస్తరణ పనులే నిదర్శనం. ఆక్రమణలను తొలగించకుండా లక్షలాది రూపాయల పురపాలక సంఘ నిధులతో రోడ్లను విస్తరించే పనులు ప్రారంభించారు. విస్తరించిన రోడ్డు కేవలం వాహనాలు నిలుపుకునేందుకు, చిరు వ్యాపారులు బండ్లు పెట్టుకునేందుకు సరిపోతోంది. పట్టణ బోస్‌రోడ్డులో ఇటీవల రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. ఇక్కడి రైతుబజార్ వద్ద నుండి సీతాంబ హోటల్‌వరకు రోడ్డు విస్తరణ చేస్తున్నారు. అయితే ఇక్కడ విద్యుత్, ఇంటర్‌నెట్ స్తంభాలను తొలగించకుండానే పనులు ప్రారంభించేశారు. దీని వల్ల రోడ్డు విస్తరించి కూడా ఏం ఉపయోగమో అధికారులకే తెలియాలి. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసే సమయంలో మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు ఆయా రోడ్లలో పర్యటించి రోడ్డు ఎన్ని అడుగులు ఉండాలి, స్తంభాలను ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలన్న అంశాలను పరిశీలించి మార్కింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. దీని వల్ల భవిష్యత్‌లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టినా, స్తంభాలు అడ్డురాకుండా ఉంటాయి. అయితే పట్టణంలో అటువంటివేమీ లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పురపాలక సంఘ నిధులకు చిల్లు పడుతోంది. విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసేటప్పుడు కళ్లు మూసుకుంటున్న మున్సిపల్ అధికారులే ఇందుకు కారణం. ఒకసారి స్తంభం ఏర్పాటయ్యాక దానిని తొలగించి మరో చోట ఏర్పాటు చేయాలంటే విద్యుత్ శాఖకు చలానా చెల్లించాల్సి ఉంటుంది. రోడ్డు విస్తరణ సందర్భంలో విద్యుత్ స్తంభాల ప్రస్తావన తీసుకు వస్తే అవి ఏర్పాటు చేసినప్పుడు పర్యవేక్షించకుండా ఏం చేస్తున్నారన్న ప్రశ్న వస్తుందని మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగ అధికారులు కిమ్మనకుండా ఉండిపోతున్నారు. తమకు చలానాలు రాలేదు మేమేం చేయాలన్నట్టు విద్యుత్ శాఖ అధికారులు కిమ్మనకుండా ఉంటున్నారు. దీని వల్ల లక్షలాది రూపాయలు ఖర్చు చేసి చేస్తున్న రోడ్డు విస్తరణ పనులు ఉపోగం లేకుండా ఉంటున్నాయి. 2014–19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో మారిస్‌పేట ఆర్ఆర్ నగర్ రెండో లైను విస్తరణ పనులు చేపట్టారు. విద్యుత్ స్తంభాలే కాకుండా తాగునీటి పంపులు సైతం అలానే ఉంచేసి రోడ్డు విస్తరించారు. ఆ పనుల వల్ల ఏం ప్రయోజనం ఉందో ఇప్పటికీ తెలియదు. అలానే యడ్ల లింగయ్య పెట్రోలు బంకు నుంచి ఎస్‌వీఆర్ బ్రిడ్జి వరకు ఉన్న గిరి రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. చెంచుపేట వైపు నుంచి వచ్చే వాహనాలు ఈ రోడ్డులోనే పట్టణంలోకి వెళ్లాల్సి ఉంది. దీనికి తోడు బస్సులు, లారీలు, ఇతర పెద్ద వాహనాలన్నీ ఈ మార్గంలోనే వెళ్లాలి. అత్యంత రద్దీగా ఉండే ఈ రోడ్డు విస్తరణ తప్పనిసరని భావించిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకున్నారు. అయితే విస్తరించిన రోడ్డు ఇప్పుడు వాహనాలను నిలుపుకునేందుకు ఉపయోగపడుతోంది.

గతంలో ఈ రోడ్డులో చిన్న లారీల స్టాండు ఉండేది. వాహన రాకపోకలకు ఇబ్బందిగా ఉండడంతో స్టాండును బాలాజీ రావుపేటకు తరలించారు. విద్యాసంస్థలకు చెందిన వాహనాలను సైతం ఈ రోడ్డులోనే నిలిపి ఉంచుతున్నారు. దీనివల్ల ముఖ్యంగా ఎస్‌వీఆర్ బ్రిడ్జి వద్ద పాత విజయా బ్యాంకు సమీపంలో వాహన రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినా రోడ్డు వెంబడి నిలిపి ఉన్న వాహనాలను తొలగించే ప్రయత్నం చేసే అధికారులే కురువయ్యారు. ఒక్క గిరి రోడ్డు మాత్రమే కాదు మారీసుపేట రేపల్లె గేటు నుంచి ఎరువులకొట్ల వరకు ఉన్న రోడ్డు విస్తరణ జరిగినా, ఇదే తంతు.

మరమ్మతులతో ఇబ్బందులు

పట్టణంలో చేపడుతున్న సీసీ రోడ్డుల మరమ్మతుల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దెబ్బతిన్న సిమెంటు రోడ్డుకు మరమ్మతులు చేసేందుకు యంత్రంతో పగులగొట్టి ఆ రాళ్ల ముక్కలను అక్కడే వేస్తున్నారు. తొలగించిన వాటి స్థానంలో కాంక్రీటు పోసి, వాహన రాకపోకలు జరుగకుండా పగులగొట్టిన కాంక్రీటు రాళ్లను చుట్టూ ఉంచుతున్నారు. పనులు పూర్తయ్యాక ఆ రాళ్లను తొలగించకుండా వదిలేస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మారిస్‌పేట డైమండ్ సెంటరులో నడిరోడ్డులో రాళ్ల కుప్పను వదిలేయడంతో ఈ ప్రధాన మార్గంలో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్, పోలీసు అధికారులు తగు చర్యలు తీసుకుని, అభివృద్ధి పనులు చేపట్టే ముందు ఆక్రమణలు తొలగించడంతో పాటు, రద్దీ రోడ్లలో వాహనాలను నిలపడాన్ని నిరోధించాలని ప్రజలు కోరుతున్నారు.



మరమ్మతులు చేసిన చోట వదిలేసిన రాళ్లు

విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాం



రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలను పక్కకు జరపాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాం. త్వరలో అన్ని పూర్తవుతాయి.
బండి శేషన్న, మున్సిపల్ కమిషనర్

ఇలా విస్తరణతో ప్రయోజనం లేదు



కొన్ని ప్రదేశాల్లో రోడ్డు మధ్యకు విద్యుత్ స్తంభాలు ఉన్నాయి, అటువంటివి తొలగించకుండా రోడ్ల విస్తరణ పనులు చేపట్టినా ప్రయోజనం ఉండదు. కేవలం వాహనాల పర్కింగ్ లేదా తోపుడు బండ్లు ఈ స్తంభాల వెంబడి పెట్టుకోవడానికే ఉపయోగపడతాయి. లక్షల రూపాయలు వృథా అయినట్టే.
–భూషణ్ కుమార్, తెనాలి

గంజాయి విక్రేతల అరెస్టు

కొల్లిపర: గంజాయి విక్రయించటం, త్రాగటం చేస్తున్న 8 మంది యువకులను అరెస్టు చేశామని తెనాలి రూరల్ సీఐ బెల్లంకొండ శ్రీనివాసరావు తెలిపారు.గంజాయి విక్రేతల అరెస్టు పై బుధవారం ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లిపర మండల పరిధిలో యువత పిడపర్రు లాకులు సమీపంలో కృష్ణా నదిలో పుష్కరఘాట్ వద్ద 8 మంది యువకులు గంజాయి త్రాగటం అమ్మకం చేస్తున్నారు అని సమాచారం రావటంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ పి.కోటేశ్వరరావు, సిబ్బంది, వీఆర్వో తో కలసి సంఘటనా స్థలానికి చేరుకున్ని అక్కడ ఉన్న తూములూరు గ్రామానికి చెందిన 5 మందిని, విజయవాడకు చెందిన ఇద్దరు, ఒడిశాకి చెందిన ఒకరు కలసి మొత్తం 8 మంది యువతను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 2.7 కేజీల గంజాయి, రూ.3000 నగదు, ఒక మైటార్ బైక్ స్వాధీన పరుచుకుని వారిపై కేసు నమోదు చేయటం జరిగిందన్నారు. 8 మందిలో ప్రధాన నిందితులుగా విజయవాడకు చెందిన గౌతం, ఒరిస్సాకు చెందిన అప్పారావు పేర్లు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి రవాణాదారులు, విక్రేతలపై, సేవించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. చట్టం ప్రకారం గంజాయి సేవించిన, అమ్మినా నేరమని ఇటు వంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ విషయం గుర్తించుకోవాలని, గ్రామాల్లో ఎక్కడైనా గంజాయి అమ్మకాలు జరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అధికారుల వెంట ఏఎస్ఐ పోతురాజు, కానిస్టేబుల్‌లు తాతరావు, నాగబాబు, కూర్మారావు, వీఆర్వో రామారావు ఉన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

తెనాలిరూరల్: తెనాలి పురపాలక సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను కార్యక్రమాన్ని 23వ వార్డులో బుధవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక వార్డులో జరుగుతున్న పనులను పరిశీలించారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి, అసిస్టెంట్ ఇంజినీర్ సునీల్ కుమార్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ హెలెన్ నిర్మల, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సాంబశివరావు, సచివాలయ సిబ్బంది వెంట ఉన్నారు.

ధాన్యం సేకరణలో ప్రభుత్వానికి సహకరించాలి

రైస్‌మిల్లర్లతో జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్‌తేజ



కస్టమ్ మిల్లింగ్ బియ్యం వద్ద భార్గవ్‌తేజ

తెనాలి: జిల్లాలోని రైస్‌మిల్లర్లు ప్రభుత్వానికి సహకరిస్తూ ధాన్యం సేకరణలో పాలుపంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ కోరారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీపడకుండా ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు కస్టమ్ మిల్లింగ్ బియ్యాన్ని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ సూచించిన రాష్ట్ర వేర్‌హౌసింగ్ గోడౌన్‌కు నిర్ణీత సమయంలో అందజేయాలని ఆదేశించారు. కస్టమ్ మిల్లింగ్ ప్రక్రియలో రైస్‌మిల్లర్లు అందుకున్న ధాన్యానికి సమానమైన 67 శాతం బియ్యాన్ని బుధవారం సాయంత్రం తెనాలిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గొడౌన్‌కు అందజేశారు. తొలి లారీ బియ్యాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్‌తేజ స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో 156 రైతుసేవాకేంద్రాలను 45 క్లస్టర్ పాయింట్లుగా ఏర్పాటుచేసినట్టు గుర్తుచేశారు. ఖరీఫ్ 2024–25 సీజనుకు సంబంధించి ఇప్పటివరకు గుంటూరు జిల్లాలో దాదాపు 3,120 టన్నుల ధాన్యం సేకరించి, రైస్‌మిల్లులకు తరలించినట్టు చెప్పారు. అదే విధంగా రైతులు ధాన్యం విక్రయంలో ఏవైనా ఇబ్బందులు కలిగితే జిల్లా కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదుచేస్తే వెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఇంకా ఏవైనా సమస్యలు తలెత్తిన పక్షంలో కంట్రోల్ రూం (9491392717)కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో తెనాలి సబ్‌కలెక్టర్ వి.సంజనా సింహ, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ జి.లక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి కోమలి పద్మ, మండల తహశీల్దార్ కేవీ గోపాలకృష్ణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గొడోన్ మేనేజర్ బి.వెంకయ్యచౌదరి, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

రేపు తెనాలిలో డాక్టర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహావిష్కరణ



ఆహ్వానపత్రికను ఆవిష్కరించిన నిర్వాహకులు

తెనాలి: తెనాలి చినరావూరుతోటలోని మదర్ థెరిస్సానగర్‌లో ఈనెల 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు 'భారతరత్న' బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహావిష్కరణ జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. సంబంధిత ఆహ్వాన పత్రికను బుధవారం సాయంత్రం చినరావూరుతోటలో ఆవిష్కరించారు. తెనాలి నియోజకవర్గంలో ప్రప్రథమంగా ఏర్పాటుచేసిన తొమ్మిది అడుగుల డాక్టర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ప్రముఖ కవి, రచయిత, దళిత ఉద్యమ నిర్మాత డాక్టర్ కత్తి పద్మారావు ఆవిష్కరిస్తారని తెలిపారు.

ఈ సందర్భంగా మధ్యాహ్న మూడు గంటల నుంచి స్థానిక జేఎంజే మహిళా కాలేజీ నుండి సభాస్థలి వరకు భారీ బైక్‌ర్యాలీ జరుగుతుందని చెప్పారు. ఏపీపీడీసీ మాజీ డైరెక్టర్ మన్నవ ప్రభాక్ అధ్యక్షతన జరిగే సభలో వాసిమళ్ల శ్యామ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మున్సిపల్ చైర్మన్ తాడిబోయిన రాధిక, జడ్పీటీసీ పిల్లి ఉమాప్రణతి, దళిత ఉద్యమనేత గెడ్డేటి సురేంద్ర సహా పలువురు పాల్గొంటారని వివరించారు. జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఆహ్వానపత్ర ఆవిష్కరణలో కౌన్సిలరు దాసరి వీరవసంతరావు, మన్నవ ప్రభాకర్, బోరుగడ్డ సురేష్‌బాబు, కర్రా రాజరత్నం, పెనుమాక మోహన్‌రావు, జాలాది దయారత్నం, మరారి థామస్, పుట్ల జాన్సన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలు రద్దు చేయాలి



నోటీసులు అందజేస్తున్న సభ్యులు

కొల్లిపర: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో ఆదివారాలు, పండుగ దినాల్లో సైతం పని చేయాలంటూ ఇచ్చిన అసంబద్ధత ఉత్తర్వులపై ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నామని, వెంటనే ఉత్తర్వులు ప్రభుత్వం రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్షులు వరప్రతాప్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండల విద్యావనరుల కేంద్రం వద్ద మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, మండల విద్యాశాఖాధికారి సాల్మన్ రాజ్ కు నోటీలు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కేదార్‌నాథ్ మాట్లాడుతూ పాఠశాలల పనివేళల పెంపు, 10% మించి ఉపాధ్యాయులు సెలవులు పెట్టరాదనే ఆంక్షలు, 10వ తరగతి పరీక్షలకు సంసిద్ధత పేరుతో విడుదల చేసిన 100 రోజుల యాక్షన్ ప్లాన్, విద్యార్థులు వివరాలు ఆపార్లో నమోదు వంటి వివిధ అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయని పక్షంలో ఈనెల 11న జిల్లా డీఈవో కార్యాలయం వద్ద, 16న రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు పెట్ట ఎట్టున తరలి వచ్చి నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

కావున మా విజ్ఞప్తిని పరిశీలించి విద్యాశాఖ నిర్ణయాలను పునసమీక్షించాలని, ఒట్టిది లేని వాతవరణంలో ఉపాధ్యా యులు స్వేచ్ఛగా విధులలో పాల్గొనే విధంగా అధికారుల నిర్ణయాలు ఉండాలని లేని ఎడల మా పోరాటాన్ని ముందు ముందు మరింత ఉధృతం చేయటం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి మహ్మద్ వహాబ్, కోశాధికారి కాలేషావలి, ఉపాధ్యక్షురాలు కె.వి.శ్యామల, సీనియర్ నాయకులు, సుగుణ కుమారి, సూర్య కుమారి , నాగమల్లేశ్వరి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య జాతికి కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయం

- మూడో వర్ధంతి రోజున ఆర్యవైశ్య నేతల నివాళి
- వేర్వేరు ప్రాంతాల్లో రోశయ్య సేవలను స్మరించిన అభిమానులు



రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న డాక్టర్ సాంబశివుడు



రోశయ్య విగ్రహం వద్ద ఆర్యవైశ్య నేతల నివాళి

తెనాలి: మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతిని రోజైన బుధవారం ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. సేవల్ని ప్రస్తుతించారు. తెనాలి బోస్ రోడ్ లోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలోని సత్రం కమిటీ హాల్ వద్ద స్వర్గీయ కొణిజేటి రోశయ్య మూడో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత అక్కడి రోశయ్య కాంస్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. దేవస్థానం కమిటీ కార్యాలయం వద్ద కమిటీ అధ్యక్షుడు నూకల వెంకట వేణుగోపాలరావు మాట్లాడారు. ఆర్యవైశ్య జాతికి రోశయ్య చేసిన సేవలు ఘనమైనవని గుర్తుచేసుకున్నారు. తెనాలి బోసురోడ్డులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అభివృద్ధిలో కొణిజేటి రోశయ్య కీలకపాత్ర పోషించారని చెప్పారు. 2004లో కమిటీలో వచ్చిన ఒడుదుడుకుల్ని తొలగించడంతోపాటు అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి, దేవస్థాన అభివృద్ధిలో పాలుపంచుకునేలా తోడ్పడినట్టు చెప్పారు. కమిటీ పదవీ కాలం నవంబర్ 30తో ముగిసినందున, ఈనెల 25వ తేదీన సర్వసభ్య సమావేశం జరుగుతుందని, సభ్యులంతా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. కమిటి కార్యదర్శి బూర్లె నరసింహారావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, ఆర్యవైశ్య ప్రముఖులు వుప్పల వరదరాజులు, మద్దాళి శేషాచలం, దేసు శ్రీనివాసరావు, బి.నరసింహారావు, గ్రంధి వెంకట విశ్వేశ్వరరావు, గోపు రామకృష్ణ, అత్తలూరి నరసింహారావు, అన్నవరపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో...

ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బోసురోడ్డులోని వాసవీ దేవస్థానం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాష్ట్రానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు.ఆర్యవైశ్యులకు వెన్నంటే ఉండి ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి కొణిజేటి రోశయ్య అని అన్నారు. ఏ పదవి చేపట్టినా, ఆ పదవికి వన్నె తెచ్చారని చెప్పారు. కొప్పురావూరి హరికిషోర్, హేమంత్, అమర్, నవీన్, అచ్యుత సాంబశివరావు, భాస్కరుని ప్రసాద్, ఎమ్.తిరుమలరావు, నాళం రజిని కుమార్, గుర్రం శ్రీను, పింక్ ప్రసాద్, అప్పల అనిల్, మద్దు నాని, మద్దాలి సాయి తదితరులు పాల్గొన్నారు.

క్లిష్ట పరిస్థితుల్లోనూ సమర్థపాలన

తెనాలి రూరల్: రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా సమర్థవంతంగా పాలన అందించిన మహనీయుడు కొణిజేటి రోశయ్య అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా ఇక్కడి మారిస్‌పేటలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివుడు మాట్లాడుతూ తెనాలి అంటేనే రోశయ్య అన్నంతగా ఆయన అంచెలంచెలుగా ఎదిగారని చెప్పారు. నిజాయితీతో కూడిన రాజకీయలు చేశారని, రైతాంగ సమస్యలను పరిశీలించి వారిని ఆదుకోవడానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఆయనతో పట్టణ అధ్యక్షుడు పొన్నూరు నాగసూర్యశేఖర రావు, గురప్రు ద్వారకా శ్రీనివాస్, కర్లపాడి బుల్లియ్య, పూర్ణచంద్రరావు, శివకుమార్, స్టీవెన్ బాబు, శంకరరావు, రాయప్ప, కృష్ణ, కోటేశ్వరావు, సుబ్బారావు, శ్రీను, మాబు, వీరస్వామి, పోలేరామ్, మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.

ఆరు నుంచి రెవెన్యూ సదస్సులు

- రెవెన్యూ సమస్యలకు అర్జీల స్వీకరణ
- అర్జీ అందించిన వారి సమస్య పరిష్కరిస్తాం
- తహసీల్దారు సిద్ధార్థ



కొల్లిపర: ఈనెల ఆరో తేదీ నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ గుమ్మడి సిద్ధార్థ బుధవారం తెలిపారు. గ్రామాల్లో భూములకు సంబంధించిన సమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, సర్వే, టైటిల్ డీడ్, రైతు సంఘాల వినతులు స్వీకరించి ప్రజల వినతులను పరిష్కరిస్తామన్నారు. జనవరి 8వ తేదీ వరకూ సదస్సులు జరుగుతాయని తహసీల్దారు వివరించారు. ఈ రెవెన్యూ సభలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు షెడ్యూలు ప్రకారం ఆయా గ్రామంలో పంచాయతీ కార్యాలయం లేదా గ్రామ సచివాలయం వద్ద నిర్వహించనున్నట్లు వివరించారు. గ్రామాల వారీగా షెడ్యూలు వివరాలు ఇలా ఈనెల 6న వల్లభాపురం గ్రామంలో గ్రామ సచివాలయంలో, 10న మున్నంగి గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో, 12న దంతలూరు గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో, 17న పిడపర్రు గ్రామంలో గ్రామ సచివాలయంలో , 19న అత్తోట గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో, 21న కుంచవరం గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో, 24న శిరిపురం గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో, 27న చివలూరు గ్రామంలో గ్రామ సచివాలయంలో, 28న తూములూరు గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో, 31న దావులూరు గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో, జనవరి 02న చెముడుపాడు పంచాయతీ కార్యాలయంలో, 04న అన్నవరం గ్రామంలో పంచాయతీకార్యాలయంలో, 07న బొమ్మువానిపాలెం గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో, 08న కొల్లిపర గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో ఆయా తేదీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సినిమా టికెట్ ధర పెంపు దారుణం

దీ తెనాలి పట్టణ, పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం



తెనాలి: పుష్ప–2 సినిమాకు గతంలో ఎన్నడూ లేని విధంగా టికెట్ల ధర పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించటం సమంజసం కాదని ది తెనాలి పట్టణ, పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం నేతలు వ్యాఖ్యానించారు. బుధవారం విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు దరిశి శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో మూడు రోజుల వరకు మాత్రమే టికెట్ ధర పెంపుదలకు అనుమతించారని గుర్తుచేశారు. ఇప్పుడు 5వ తేదీ నుంచిడి 17వ తేదీ వరకు పెంచిన రేట్లు వర్తించేలా ఉత్తర్వులు ఇవ్వటం ప్రజలకు వినోదాన్ని దూరం చేయటమేనన్నారు. కూటమి ప్రభుత్వం ఎక్కువశాతం ప్రజలు ఓటు వేయటంతో ఏర్పడిందేగాని, సినిమా వాళ్ల వల్ల కాదని గుర్తుచేశారు. గతంలో అనుసరించిన పద్ధతిలోనే మూడురోజుల వరకు మాత్రమే పెంపుదల వర్తించేలా చూడాలని, ప్రజల సొమ్మును దోపిడీ చేయవ ద్దని విజ్ఞప్తి చేశారు.